అక్షర దర్బార్
www.aksharadarbar.com
Voice of the people




## కాలర్ ఎగరేస్తే సరిపోదు
# ఏ పార్టీయో చెప్పాలి

- అధిష్ఠానం ఒకటైతే... మీ వైఖరి వేరా?
- కేటీఆర్ చెప్పిన ఇన్చార్జి 'గండ్ర' మాత్రమే
- కేటీఆర్ మాటను కాదని... కుంపటి పెడతారా?
- మధుసూదనాచారి తీరుపై గులాబీ శ్రేణుల నిరసన
- భూపాలపల్లి బీఆర్ఎస్‌లో ముదిరిన వర్గపోరు

3

మంగళవారం 28, జూలై 2026 | సంపుటి : 03 | సంచిక : 157 | పేజీలు : 05 | వెల ₹5



## ఏమైనా చేయండి..
# మా పెద్దిని కాపాడండి

- యశోద ఆసుపత్రి వైద్యులతో బీఆర్ఎస్ అధినేత
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని పరామర్శించిన కేసీఆర్
- ధైర్యంగా ఉండండి.. దేవుడు ఉన్నాడని పెద్ది కుటుంబ సభ్యులకు భరోసా

3

## ఎంజీఎం ఆసుపత్రిలో చోరీ

నిద్రపోతున్న మహిళ మెడలో పుస్తెల తాడు అపహరణ

3



# కన్నీళ్ల టన్నెల్!



## గోదావరి జలాల తరలింపు సొరంగంపై అక్రమ బోర్ల పోటు

**రూ.కోట్ల ప్రాజెక్టు భద్రత ప్రశ్నార్థకం..**

నీటి పంపింగ్ మొదలైతే ముంపు ముప్పు

**అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం..**

తక్షణమే సీజ్ చేయాలని స్థానికుల డిమాండ్

**అక్షరదర్బార్, హనుమకొండ**

వేల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన భూగర్భ సొరంగ మార్గం ఇప్పుడు తీవ్ర ప్రమాదపుటంచున నిలిచింది! గోదావరి జలాలను రామప్ప నుంచి ధర్మసాగర్‌కు తరలించేందుకు రూపొందించిన 52 కిలోమీటర్ల భారీ టన్నెల్‌పై అక్రమ బోరుబావుల పోటు పొడుస్తోంది. అధికారుల క్షేత్రస్థాయి పర్యవేక్షణ లోపాన్ని ఆసరాగా చేసుకుని కొందరు నిబంధనలకు విరుద్ధంగా టన్నెల్ వెళ్లే మార్గంలోనే నిలువునా బోర్లు తవ్వేయడం తీవ్ర కలకలం రేపుతోంది. రేపో మాపో నీటి పంపింగ్ ప్రారంభమైతే, టన్నెల్‌లో ఏర్పడే భారీ పీడనానికి (ప్రెషర్) ఈ బోర్ల ద్వారా నీరు బయటకు చిమ్మి, చుట్టుపక్కల గ్రామాలు, పంట పొలాలు జలమయమయ్యే భయంకర పరిస్థితి దాపురించింది. జరగరాని నష్టం జరగకముందే యంత్రాంగం నిద్రమత్తు వీడి ఆ బోర్లను సీజ్ చేయాలని స్థానికులు భగ్గుమంటున్నారు.

2



## నేత రైస్ మిల్లులో
# విజిలెన్స్ తనిఖీలు!

2

- ధాన్యం నిల్వలు, రికార్డుల పరిశీలన
- తనిఖీలపై సర్వత్రా చర్చ

**అక్షరదర్బార్, హనుమకొండ :**

రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ లో కీలక పాత్ర పోషిస్తున్న ఓ నేతకు చెందిన రైస్ మిల్లులో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించటం ములుగు జిల్లాలో కలకలం సృష్టించింది. ములుగు మండలంలో జాతీయ రహదారిపై ఉన్న ఓ గ్రామం వద్ద గల సదరు నేత రా రైస్ మిల్లులో సోమవారం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులుతనిఖీలుజరిపారు.

- వివరాలు 3లో..

## నాలుగేళ్ల పసిపాపపై
# లైంగిక దాడి



- నిందితుడు ప్రభుత్వ ఉపాధ్యాయుడు!
- పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు

3



## నేత రైస్ మిల్లులో విజిలెన్స్ తనిఖీలు!

- ధాన్యం నిల్వలు, రికార్డుల పరిశీలన
- తనిఖీలపై సర్వత్రా చర్చ

**అక్షరదర్బార్, హనుమకొండ :**

రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ లో కీలక పాత్ర పోషిస్తున్న ఓ నేతకు చెందిన రైస్ మిల్లులో విజిలెన్స్ అండ్ఎన్ఫోర్స్మెంట్ అధికారులుతనిఖీలునిర్వహించటం ములుగు జిల్లాలో కలకలం సృష్టించింది.

ములుగు మండలంలో జాతీయ రహదారిపై ఉన్న ఓ గ్రామం వద్ద గల సదరు నేత రా రైస్ మిల్లులో సోమవారం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీలు జరిపారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం అసోసియేషన్ నేత రైస్ మిల్లులో అక్రమాలు చోటు చేసుకున్నాయనే ఇన్ఫర్మేషన్ తో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తమ సిబ్బందితో ఆయన రైస్ మిల్లుకు చేరుకున్నారు. రైస్ మిల్లులో ఉన్న ధాన్యం నిలువలను, రికార్డులను పరిశీలించినట్లు తెలిసింది. ఒకటికి రెండుసార్లు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఈ రైస్ మిల్లులో నిలువ ఉన్న ధాన్యం బస్తాలను లెక్కించినట్లు సమాచారం. అయితే ఈ తనిఖీల్లో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు అక్రమాలు ఏమైనా గుర్తించారా?, ధాన్యం నిలువలు, రికార్డుల్లో తేడాలు ఏమైనా బయటపడ్డాయా?, లేక అన్ని సరిగానే ఉన్నాయా అనేది తెలియరాలేదు. దీంతో అసోసియేషన్ ముఖ్య నేత రైస్ మిల్లులో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు నిర్వహించిన తనిఖీల వివరాలను తెలుసుకునేందుకు ఇతర రైస్ మిల్లర్లు ఆసక్తి కనబరిచారు. అంతేకాదు సదరు నేత సేఫ్ గా బయటపడేందుకు తనకు ఉన్న పొలిటికల్ పలుకుబడిని సైతం ఉపయోగించినట్లు ప్రచారం జరిగింది. సీఎంఆర్ ధాన్యం అక్రమార్కుల పట్ల ప్రభుత్వం సీరియస్ గా వ్యవహరిస్తున్న తరుణంలో రాజకీయ పలుకుబడి కలిగిన ఒక అసోసియేషన్ కీలక నేత రైస్ మిల్లులోనే విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీలకు దిగటం ఆరోపణలు కలిగిన ములుగు జిల్లాలోని వివిధ రైస్ మిల్లుల యజమానులను కలవర పరిచింది. కీలక నేత రైస్ మిల్లులో అసలేం జరిగిందనేది సర్వత్రా చర్చనీయాంశమైంది.

# టన్నల్‌కే కన్నం

## రూ. కోట్ల ప్రాజెక్టుపై అక్రమ బోర్ల పోటు

### 52 కిమీ భూగర్భ సొరంగంపై నిబంధనలకు విరుద్ధంగా బోరుబావులు

### నీటి పంపింగ్ మొదలైతే లీకేజీలు..

- పొలాలు, గ్రామాలు మునిగే ప్రమాదం
- అధికారుల పర్యవేక్షణ లోపంపై స్థానికుల ఆగ్రహం
- వెంటనే సీజ్ చేయాలని డిమాండ్

**అక్షరదర్బార్, హనుమకొండ**



గోదావరి జలాలను రామప్ప నుంచి ధర్మసాగర్‌కు తరలించేందుకు ప్రభుత్వం వేల కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన 52 కిలోమీటర్ల భూగర్భ సొరంగం (టన్నల్) భద్రత ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. అధికారులు క్షేత్రస్థాయి పర్యవేక్షణను గాలికి వదిలేయడంతో, కొందరు నిబంధనలకు విరుద్ధంగా సొరంగ మార్గంపైనే అక్రమంగా బోరుబావులు తవ్వడం తీవ్ర కలకలం రేపుతోంది.

**- ప్రమాదకర ప్రాంతాలివే..**

బండారుపల్లి ఆడిట్ పాయింట్ 0 నుంచి దేవనూరు ధర్మసాగర్ పంప్‌హౌస్ వరకు 52 కి.మీ. మేర టన్నల్ నిర్మాణం పూర్తై నీటి పంపింగ్‌కు సిద్ధంగా ఉంది. అయితే శాయంపేట మండలం మైలారం గ్రామ శివారులోని వసంతాపూర్ (4వ ఆడిట్ పాయింట్) నుంచి మందారిపేట (6వ ఆడిట్ పాయింట్) మధ్య కొందరు రైతులు ప్రభుత్వ అనుమతులు లేకుండానే సొరంగంపై బోర్లు తవ్వినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**- నిపుణుల హెచ్చరిక**

నీటి ఒత్తిడి ఉగ్రరూపం దాల్చే అవకాశం ఉంది. టన్నల్‌లో నీటి పంపింగ్ ప్రారంభమయ్యాక అధిక పీడనం ఏర్పడుతుంది. అక్రమ బోర్ల ద్వారా ఈ నీరు భారీ ఎత్తున పైకి చిమ్మి లీకేజీలు ఏర్పడే ప్రమాదం ఉంది. దీనివల్ల చుట్టుపక్కల వ్యవసాయ భూములు మునిగిపోయి పంటలు పూర్తిగా దెబ్బతింటాయి.



భూసారం కొట్టుకుపోయి భూమి బలహీనపడుతుంది. మైలారంతో పాటు పరిసర గ్రామాల ప్రజల ప్రాణ, ఆస్తులకు పెను ముప్పు వాటిల్లే అవకాశం ఉంది.

**- అధికారుల నిద్రమత్తు..**

ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిన నాటి నుంచి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో సరైన తనిఖీలు చేపట్టకపోవడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని స్థానికులు మండిపడుతున్నారు. సొరంగ మార్గంపై బోర్లు తవ్వుతున్నా అధికారులు గుర్తించకపోవడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.

**వెంటనే సీజ్ చేయాలి**

టన్నల్ మార్గంలో తవ్విన అక్రమ బోరుబావులను తక్షణమే గుర్తించి సీజ్ చేయాలని, నిబంధనలు ఉల్లంఘించి ప్రభుత్వ ఆస్తికి నష్టం కలిగించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అపార నష్టం జరగకముందే అధికారులు స్పందించి సమగ్ర తనిఖీలు నిర్వహించాలని కోరుతున్నారు.

## టీఆర్ఎస్ గ్రేటర్ అధ్యక్షుడిగా నడిపెల్లి

- 66 డివిజన్లలో పార్టీ కార్యకలాపాలను పర్యవేక్షించనున్న వెంకటేశ్వర్ రావు

అక్షరదర్బార్, వరంగల్: తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ సంస్థాగత విస్తరణలో భాగంగా.. టీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక నిర్ణయం తీసుకున్నారు. గ్రేటర్ వరంగల్, సూర్యాపేట, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు నూతన జిల్లా అధ్యక్షులను నియమిస్తూ సోమవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు గ్రేటర్ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా టీఆర్ఎస్ సీనియర్ నాయకులు లయన్ డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావును నియమిస్తూ పార్టీ ప్రధాన కార్యాలయం నుంచి నియామక పత్రాన్ని విడుదల చేశారు. గ్రేటర్ వరంగల్ జిల్లా పరిధిలోని వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట నియోజకవర్గాలతో పాటు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మొత్తం 66 డివిజన్లలో పార్టీ కార్యకలాపాలను డాక్టర్ వెంకటేశ్వర్ రావు పర్యవేక్షించనున్నారు.



నియామక ఉత్తర్వులు వెలువడిన అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ఆయన్ను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినేత కల్వకుంట్ల కవితకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ బాధ్యతను అత్యంత నిబద్ధతతో నిర్వర్తిస్తూ పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రతి గ్రామం, డివిజన్‌లో ప్రజల్లోకి తీసుకెళ్తానని తెలిపారు. గ్రేటర్ వరంగల్‌లో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసి, కార్యకర్తలను సమన్వయం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రాబోయే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అత్యధిక డివిజన్లలో విజయాన్ని సాధించి, మెజార్టీ సీట్లను గెలుచుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని డాక్టర్ వెంకటేశ్వర్ రావు స్పష్టం చేశారు. పార్టీ అధినేత కల్వకుంట్ల కవిత నాయకత్వంలో టీఆర్ఎస్ పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లి, గ్రేటర్ వరంగల్‌లో బలమైన రాజకీయ శక్తిగా నిలబెట్టేందుకు అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ విస్తరణకు కృషి చేస్తూ, అధికారమే లక్ష్యంగా, పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత ముఖ్యమంత్రి కావడమే ధ్యేయంగా పార్టీ శ్రేణులతో కలిసి నిరంతరం పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. పార్టీ రాష్ట్ర నాయకత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో గ్రేటర్ వరంగల్ జిల్లాలో పార్టీ కార్యకలాపాలు మరింత వేగవంతం అవుతాయని, నూతన నాయకత్వంలో పార్టీ సంస్థాగతంగా బలోపేతమై రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కీలక పాత్ర పోషిస్తుందని పార్టీ నాయకులు తెలిపారు.

## నాలుగేళ్ల పసిపాపపై లైంగిక దాడి

నిందితుడు ప్రభుత్వ ఉపాధ్యాయుడు!

పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు

**అక్షరదర్బార్, వర్ధన్నపేట:**

సమాజంలో గురువు స్థానానికి కలంకం తెచ్చేలా, సభ్య సమాజం తలదించుకునే దారుణ ఘటన వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలో వెలుగుచూసింది. అభం శుభం తెలియని నాలుగేళ్ల పసిపాపపై 50 ఏళ్ల వయసున్న ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు కామాంధుడై విరుచుకుపడ్డాడు. విద్యార్థులకు మంచి బుద్ధులు నేర్పి సన్మార్గంలో నడిపించాల్సిన ఉపాధ్యాయుడే మృగంలా మారి లైంగిక దాడికి పాల్పడటం స్థానికంగా కలకలం రేపింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. వర్ధన్నపేట మండలానికి చెందిన ఓ నాలుగేళ్ల బాలిక తన ఇంటి వద్ద ఆడుకుంటోంది. అదే సమయంలో అక్కడికి వచ్చిన ఉపాధ్యాయుడు (50) ఆ పసిపాపకు మాయమాటలు చెప్పి లైంగిక దాడికి పాల్పడ్డాడు. తీవ్ర అస్వస్థతకు గురైన బాలిక, జరిగిన ఘోరాన్ని తల్లికి చెప్పడంతో కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

**పోక్సో కేసు నమోదు**

బాధితురాలి తల్లిదండ్రులు వర్ధన్నపేట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. పోలీసుల విచారణలో నిందితుడు ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడని తెలినట్లు సమాచారం. నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిసింది. కాగా, ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ కేసును నీరుగార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు వినికిడి.

## కాలర్ ఎగరేస్తే సరిపోదు

# ఏ పార్టీయో చెప్పాలి

అధిష్టానం ఒకటైతే... మీ వైఖరి వేరా?

కేటీఆర్ చెప్పిన ఇన్చార్జి 'గండ్ర' మాత్రమే

కేటీఆర్ మాటను కాదని... కుంపటి పెడతారా?

మధుసూదనాచారి తీరుపై గులాబీ శ్రేణుల నిరసన

**అక్షరదర్బార్, భూపాలపల్లి:**

"బ్రహ్మదేవుడు దిగివచ్చినా సరే... మధుసూదనచారే ఎమ్మెల్యేగా పోటీ చేస్తారని కాలర్ ఎగరేసి చెప్పడానికి మీరెవరు? అసలు ఆయన ఏ పార్టీ నుండి ప్రాతినిధ్యం వహిస్తారో స్పష్టం చేయాలి" అని భూపాలపల్లి పట్టణ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్యకర్తలు మాట్లాడారు. పార్టీని విచ్ఛిన్నం చేసే చర్యలను తక్షణమే మానుకోవాలని మాజీ స్పీకర్, శాసనమండలి సభా ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారికి, ఆయన కుమారునికి సూచించారు.

**గండ్ర నాయకత్వమే అధిష్టానం నిర్ణయం**

వేలమంది కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజల సాక్షిగా భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జిగా, బీఆర్ఎస్ ప్రతినిధిగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఉంటారని, ఆయన నాయకత్వంలోనే పార్టీ కార్యాచరణ నడుస్తుందని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టంగా ప్రకటించారని వారు గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై గండ్ర నాయకత్వంలో పోరాడుతుంటే, నిన్నటి సమావేశంలో మధుసూదనాచారి కుమారుడు చేసిన వ్యాఖ్యలు కార్యకర్తలను తీవ్ర అయోమయానికి గురిచేస్తున్నాయని మండిపడ్డారు.




**వ్యక్తుల కంటే పార్టీయే ముఖ్యం**

"మధుసూదనచారి గారూ... పార్టీ వ్యవస్థాపకుడిగా మీపై మాకు ఎంతో అభిమానం ఉంది. కేసీఆర్‌తో సమానమైన హోదాలో ఉన్న మీరు, భూపాలపల్లిలో పార్టీని, కార్యకర్తలను మోసం చేయాలనుకోవడం దేనికి నిదర్శనం?" అని ప్రశ్నించారు. సమాంతర సమావేశాలు, అంతర్గత విభేదాల వల్ల ప్రత్యర్థి పార్టీలకే లాభమని, ఇలాంటి తీరుతో నిస్వార్థంగా పనిచేసే కార్యకర్తల మనోభావాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## భూపాలపల్లి బీఆర్ఎస్‌లో ముదిరిన వర్గపోరు

**కేసీఆర్, కేటీఆర్‌లు జోక్యం చేసుకోవాలి**

నియోజకవర్గంలో చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలపై పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెంటనే దృష్టి సారించి స్పష్టమైన మార్గదర్శకత్వం చేయాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ పార్టీలో వ్యక్తుల కంటే పార్టీ సిద్ధాంతం, అధిష్టానం నిర్ణయాలే శ్రేష్ఠమని, గండ్ర వెంకటరమణారెడ్డి నాయకత్వంలో సమిష్టిగా పనిచేసి భూపాలపల్లిపై గులాబీ జెండా ఎగురవేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

# ఏమైనా చేయండి.. మా పెద్దిని కాపాడండి

యశోద ఆసుపత్రి వైద్యులతో బీఆర్ఎస్ అధినేత

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని పరామర్శించిన కేసీఆర్

ధైర్యంగా ఉండండి.. దేవుడు ఉన్నాడని పెద్ది కుటుంబ సభ్యులకు భరోసా


**అక్షరదర్బార్, హైదరాబాద్**

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పరామర్శించారు. అనారోగ్యంతో హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్న సుదర్శన్ రెడ్డిని కేసీఆర్ నేరుగా వెళ్లి చూశారు. ఆసుపత్రికి చేరుకున్న కేసీఆర్, అక్కడ సుదర్శన్ రెడ్డికి చికిత్స అందిస్తున్న వైద్యులను కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. "ఏమైనా చేయండి... మా పెద్దిని కాపాడండి" అని ఆసుపత్రి వైద్యులను ప్రత్యేకంగా కోరారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, మెరుగైన వైద్యసేవలు అందించాలని సూచించారు.



**కుటుంబ సభ్యులకు ధైర్యం**

అనంతరం ఆసుపత్రి వద్ద ఉన్న పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను కేసీఆర్ పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. "దేవుడు ఉన్నాడు, డాక్టర్లు ఉన్నారు... అన్ని సమయానికే సర్గా జరుగుతాయి. మీరు ఏమాత్రం అధైర్యపడకండి, ధైర్యంగా ఉండండి" అంటూ కుటుంబ సభ్యులకు కొండంత భరోసానిచ్చారు. కేసీఆర్ పరామర్శతో పెద్ది అభిమానులు, పార్టీ శ్రేణులు ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.



## ఎంజీఎం ఆసుపత్రిలో చోరీ

నిద్రపోతున్న మహిళ మెడలో పుస్తెల తాడు అపహరణ

**అక్షరదర్బార్, వరంగల్:**

వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి ప్రాంగణంలో గుర్తుతెలియని దొంగలు హల్‌చల్ చేశారు. కుటుంబ గొడవల కారణంతో చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చిన ఒక మహిళ నిద్రపోతుండగా, ఆమె మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడును కట్ చేసి దొంగిలించిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. కుటుంబ విషయంలో భర్త తీవ్రంగా తాగి వచ్చి ఆమెపై దాడి చేసి కొట్టాడు. దీంతో గాయపడిన సదరు మహిళ వైద్య చికిత్స నిమిత్తం శనివారం సాయంత్రం సుమారు 6 గంటల ప్రాంతంలో ఎంజీఎం ఆసుపత్రికి వచ్చింది. అయితే, ఆ సమయానికే ఆసుపత్రి ఓపీ విభాగం మూసివేసి ఉండటంతో, ఆమె చేసేదేమీలేక ఆసుపత్రి ప్రాంగణంలోనే ఉండిపోయింది. మరుసటి రోజు, అనగా ఆదివారం రాత్రి 7 గంటల సమయంలో ఆసుపత్రిలోని రూ.5 లంచ్ కౌంటర్ వద్ద భోజనం చేసి, ఎమర్జెన్సీ వార్డు పక్కన ఉన్న గద్దెపై పడుకుంది. రాత్రి సుమారు 8.30 గంటల ప్రాంతంలో నిద్రలేచి చూసుకునేసరికి తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది. ఆమె మెడలో



ఉన్న పుస్తెల పసుపు తాడు కట్ చేసి ఉండటంతో పాటు, దానికి ఉన్న రెండు బంగారపు పుస్తెలు మాయమయ్యాయి.

**సుమారు రూ.40 వేల విలువైన బంగారం చోరీ**

ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు తాడును కట్ చేసి తన రెండు బంగారు పుస్తెలను దొంగిలించారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. దొంగిలించబడిన బంగారం సుమారు 5 గ్రాములు ఉంటుందని, దాని విలువ దాదాపు రూ.40 వేల వరకు ఉంటుందని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు, ఆసుపత్రి ప్రాంగణంలోని సీసీటీవీ కెమెరాల ఆధారంగా ఆ గుర్తుతెలియని దొంగలను గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, తన బంగారాన్ని తిరిగి ఇప్పించాలని బాధితురాలు కోరుతోంది.